ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

బాధితకు టుంబానికిఎల్ వోసీఅం దజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, ఫిబ్రవరి 24: పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. శనివారం ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయంలో కేటీదొడ్డి మండలం మైలగడకు చెం దిన జయన్నకు మెరుగైన వైద్యం కోసం మంజూరైన రూ.1.50 లక్షల సీఎం సహాయనిధి ఎల్ వోసీని లబ్ధిదారుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు గడ్డంకృష్ణారెడ్డి, జంబురామన్‌గౌడ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అన్నివిధాలా పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం

● ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా

అలంపూర్, ఫిబ్రవరి 24: పట్టణాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం అలంపూర్‌లోని 1, 4వ వార్డుల్లో రూ.80 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. పట్టణాభివృద్ధి కి ఈ నిధులు కేటాయించబడ్డాయని ఆయా వార్డు కౌన్సిలర్లు పుష్పలత, ఇంతియాజ్ అలీ పేర్కొన్నారు. ప్రభుత్వప రంగా వచ్చిన నిధులను దుర్వినియోగం చేసుకోకుండా అభివృద్ధి పనులకు వాడుకోవాలని ఎమ్మెల్యే విజయుడు సూచించారు. అలాగే పట్టణంలోని సంత మార్కెట్‌కు చెందిన సుజాతమ్మకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.లక్ష ఎల్‌వోసీని ఎమ్మెల్యే బాధితురాలి కుమారుడు బద్రికి శనివారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, రఘురెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ఆహ్వానం

అయిజ, ఫిబ్రవరి 24: పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని ఆలయ కమిటీ ఆహ్వానించింది. ఈనెల 27 నుంచి మార్చి 11వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు పాగుంట లక్ష్మీరెడ్డి, మున్సిపల్ చైర్మన్ దేవన్న, విష్ణువర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



పార్థివదేహంవద్ద నివాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యేఆ లవెం కటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, ఫిబ్రవరి 24: పట్టణ సమీపంలోని మదర్‌థెరిస్సా జంక్షన్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనం అదుపు తప్పి పవన్‌కుమార్ (23) మృతి చెందినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం కొత్తకోట పట్టణంలో శివాజీ విగ్రహావిష్కరణ అనంతరం పవన్‌కుమార్ భోజనానికి దాబా వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోవడంతో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు ప్రైవేటు దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ

రోడ్డు ప్రమాదంలో కొత్తకోట పట్టణానికి చెందిన పవన్‌కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమానిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ప్రశాంత్, రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **MOHAMMED SADIQ** S/o **MOHAMMED BABAR**, R/o H.No: 5-4-85/F/19/1-A,Tayyab Nagar, Ramaiah Bowli, Mahabubnagar Town and Dist. T.S., hereby state my Son name changed from **SHAIK MOHAMMED ABDUL REHMAN** (old name) to **SHAIK MOHAMMED ALI** (new name)
NT-MBNR

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

ప్లాట్లు కొనబడును

★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

WANTED

స్థానిక మహబూబ్‌నగర్‌లో షోరూమ్‌లు, ప్రైవేట్ కార్యాలయాలు, దుకాణాలు, ప్రైవేట్ ఆసుపత్రులు, హోటళ్లు, ప్రైవేట్ పాఠశాలలు మరియు మొదలైన వాటి యందు పని చేయుటకు సేల్స్ మ్యాన్, ఆఫీస్ బాయ్‌లు, క్యాషియర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్లు, నర్సులు మరియు అన్ని రకాల ఉద్యోగస్తులు కావలెను. సెక్యూర్ అసోసియేట్స్ మ్యాన్‌పవర్ సర్వీసెస్ ద్వారా, న్యూ టౌన్ మహబూబ్‌నగర్.
సంప్రదించండి. మొబైల్ నెంబర్స్ : 8142193223, 9573960205.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఎన్నికల్లోనిబ ద్ధతతో పనిచేయాలి

● వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, ఫిబ్రవరి 24: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నోడల్ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ ఎం.నగేశ్, నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నోడల్ అధికారులు భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఎన్నికల విధులు సక్రమంగా పూర్తి చేసేందుకు నోడల్ అధికారులు అవసరమైన సిబ్బందిని ముందుగానే ఎంపిక చేసుకొని వారికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలన్నారు. వచ్చే వారం రోజుల్లో సెక్టార్ అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల సమయంలో పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కు పై కళాశాలల్లో స్వీప్ యాక్ట్‌విటీ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, సీ విజిల్ ఫిర్యాదుల స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పలు అంశాలపై నోడల్ అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. ఈవీఎంల తరలింపు, ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు పోలింగ్ సిబ్బందికి కావాల్సిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. జీపీఎస్ ట్రాకింగ్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. నోడల్ అధికారులందరిని అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని ఎన్నికల సంబంధ కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించినా, బాధ్యతరహితంగా ప్రవర్తిస్తే తీవ్రంగా పరిగణించబడుతుందన్నారు. సమావేశంలో ఆర్డీవో పద్మావతి, ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నోడల్‌అధి కారులవిధుల పైఅవ గాహనకల్పి స్తున్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

చదువుతో పేదరికాన్ని జయించాలి

● న్యాయమూర్తి గంట కవితాదేవి

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 24 : చదువుతోనే పేదరికాన్ని జయించవచ్చని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి గంట కవితాదేవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని, చెడుదారులు పట్టవద్దని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మణ్, ప్రభాకర్, ఉపాధ్యాయురాలు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

కేసులు పరిష్కరించాలి

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 24 : వచ్చే నెల 9వ తేదీన కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌తో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా జడ్జి కె.కుషా పేర్కొన్నారు. శనివారం కోర్టు అవరణలో పోలీస్ ఇతర ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన సమావేశంలో జడ్జి మాట్లాడారు. రాజీ మార్గమే రాజ మార్గమని ఈ విషయని కక్షిదారులకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు హనీరోజ్, క్రిస్టియన్, గంట కవితాదేవి, ఉదయ్ నాయక్, పీపీలు భవాని, సృజన, డీఎస్పీ సత్యనారాయణ, సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

చట్టాల సద్వినియోగంతో మెరుగైన సమాజం

వనపర్తి, ఫిబ్రవరి 24: ప్రజలు సరైనరీతిలో చట్టాలను సద్వినియోగం చేసుకుంటేనే మైరుగైన సమాజం ఏర్పడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, లోక్‌అదాలత్ సంస్థ చైర్మన్ ఎంఆర్ సునీత అన్నారు. శనివారం మండలంలోని అచ్యుతాపురంలో ఏర్పాటు చేసిన 'పేదరిక నిర్మూలనలో ప్రభుత్వ పథకాల పాత్ర' అనే అంశం పై నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళా, మోటారు వాహన, సివిల్, క్రిమినల్ చట్టాల గురించి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో సుదర్శన్, మాజీ సర్పంచ్ శారధా ఊశన్ననాయుడు, న్యాయమూర్తులు రవికుమార్, శ్రీలత, న్యాయవాదులు బాలనాగయ్య, శ్రీనివాసచారి, కృష్ణయ్య, శ్రీదేవి, రఘు, నరేందర్ బాబు, తిరుపతయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో చేపట్టిన పనులపై ప్రజావేదిక

వనపర్తి, ఫిబ్రవరి 24: మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 13వ విడుతలో చేపట్టిన వివిధ పనులపై శనివారం ప్రజా వేదిక నిర్వహించినట్లు అడిషనల్ పీడీ నాగేంద్రం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజావేదికలో వివిధ గ్రామాల్లో చేపట్టిన సామాజిక తనిఖీపై నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా అడిషనల్ పీడీ మాట్లాడుతూ మండలంలోని గ్రామ పంచాయతీల్లో చేపట్టిన వెయ్యి పనులకు గాను రూ. 5 కోట్ల 13లక్షలకు రికార్డులు పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీలో జరిగిన పీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ రోడ్డు,గ్రామ పంచాయతీ భవనాల పనుల రికార్డులు పూర్తి కానట్లు గుర్తించామని వాటి విలువ రూ. కోటీ 62 లక్షలు ఉన్నట్లు తెలిపారు. అలాగే రూ.4,177 లు రికవరీ చేయడంతో పాటు అందుకు సంబంధించి రూ.3 వేలు జరిమాన విధించినట్లు తెలిపారు. అదేవిధంగా రూ.9 లక్షల పనులకు లెక్కలు తేలాల్సి ఉన్నందున కొంత మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి,ఎంపీడీవో రాఘవ, ఎంపీవో సుదర్శన్, అంబుడ్స్‌మెన్ సత్యనారాయణ రెడ్డి, ఏవీవో రహీమ్, ఎస్ఆరెపీ స్వామి, ఏపీవో సుకన్య ఏఈ భాస్కర్, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రానియొద్దు

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 24: వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రతి ఇంటికి తాగునీరు అందే విధంగా కృషి చేయాలని కలెక్టర్ బీఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో మిషన్‌భగీరథ ఈఈలు, డీఈలు, ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు, మండల, గ్రామ స్థాయి పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఏపీవోలతో వేసవిలో తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో తాగునీటి లభ్యత, నీటి సరఫరాపై మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. మున్సిపాలిటీల వారీగా ప్రజల అవసరాల మేరకు నీటి సరఫరా చేయా లన్నారు. అందుకు బోరు మోటార్ల మరమ్మతులు, పైప్‌లైన్ లీకేజీలను సరి చేయాలని అధికారులకు ఆదేశించారు. అన్ని గ్రామాలకు మిషన్‌భగీరథ ద్వారా తాగునీరు అందించాలని, నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా మిషన్‌భగీరథ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశంలో మిషన్ భగీరథ అధికారులు శ్రీధర్‌రెడ్డి, భీమేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ప్రత్యేకా ధికారులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ మంత్రి పూజలు

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 24: మండలంలోని గట్టుకాడిపల్లి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారికి ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో ఆలయ పురోహితులు శేషాచారి, ఎంపీపీ కృష్ణనాయక్, మాజీ సర్పంచులు వెంకటరమణ, దేవేందర్, మీడియా కన్వీనర్ నందిమల్ల ఆశోక్, సింగిల్‌విండో చైర్మన్ మురళీధర్‌రెడ్డి, సత్యం, పెద్ద ఆంజనేయులుగౌడ్, చిన్న ఆంజనేయులుగౌడ్, అమరేందర్, మల్లేశ్‌గౌడ్, ప్రతాప్, శరత్ పాల్గొన్నారు.

స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి

చిన్నారెడ్డి ఎంపికపై మాజీ మంత్రి హర్షం

వనపర్తి, ఫిబ్రవరి 24: రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఎంపిక కావడం హర్షనీయమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వంలో అనుమతులు వచ్చి కార్యరూపం దాల్చని పనులను వేగవంతం చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా ఈ ప్రాంతానికి మేలు జరగాలన్నదే మా ఆకాంక్ష అన్నారు. పార్టీలు వేరైనా ఈ ప్రాంతానికి మరింత మేలు జరగాలన్నదే తమ ఆశయమన్నారు. దేశంలోనే కేవలం ఐదేళ్లలో ఏ నియోజకవర్గంలో చేయనంత అభివృద్ధి చేశామన్నారు. వలసలకు మారు పేరుగాంచిన వనపర్తి ప్రాంతానికి సాగునీరు తెచ్చి ఈప్రాంతానికే ఇతర ప్రాంతాల ప్రజలు ఉపాధి కోసం వచ్చేలా చేశామన్నారు. ఈ ప్రాంతానికి మెడికల్, ఇంజనీరింగ్, వ్యవసాయ, మత్స్యకళాశాలలను తెచ్చి వనపర్తి అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపామన్నారు. పెండింగ్‌లో ఉన్న, మొదలు పెట్టాల్సిన పనుల విషయంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన చిన్నన్న చొరవ తీసుకొని వనపర్తి అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.

ఎరువులస మవాడకంతో ఆహార భద్రత సాధ్యం

పెద్దమందడి, ఫిబ్రవరి 24: సేంద్రియ, రసాయన ఎరువుల సమవాడకంతో దేశ ఆహార భద్రత సాధ్యపడుతుందని ఉద్యాన వర్సిటీ డీన్ ఎం. రాజశేఖర్, ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సౌత్ రిజియన్ హెడ్ ఎంవైఎన్ మూర్తి అన్నారు. శనివారం మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సరైన మోతాదులో సేంద్రియ ఎరువులు వాడాలని, భూసార పరీక్షలు చేయించి దానికి అనుగుణంగా ఎరువులు వాడితే భూములు సుస్థిరంగా , ఫలవంతంగా ఉంటాయన్నారు. నిపుణుల సిఫారసు మేరకు ఎరువులు వాడితే , పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చన్నారు. సేంద్రియ ఎరువుల తయారీకి సైతం పరిశ్రమలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎరువుల తయారీ విధానం ఎరువుల రవాణా ఆదునిక ఎరువుల ఆవశ్యకత , ఫర్టిగేషన్‌పై విద్యార్థులకు, ప్రొఫెసర్లకు పరిశ్రమల ప్రతినిధులు వివరించారు. ఎరువుల దిగుబడులు , సుస్థిర వ్యవసాయానికి నానో ఎరువులతో ఉపయోగం ఎరువుల అమ్మకాల్లో మెలకువలు, పీవోఎస్ మిషన్ల ద్వారా ఎరువుల విక్రయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పంటల వారీగా ఫర్టిగేషన్ విధానం, లాభాలపై నేటాఫిమ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏఎస్ సుబ్బారావు వివరించారు. అనంతరం ఇజ్రాయిల్ దేశ వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సైదయ్య, సాయిల్ సైన్స్ నిపుణులు డాక్టర్ పద్మజ, కోరమండల్ ఏజీవో గోవిందరావు, కె.సురేశ్, స్పిక్ మేనేజర్ జి.సురేశ్, ఇఫ్కో స్టేట్ మేనేజర్ కృపాశంకర్, ఇండియా పొటాశ్ మేనేజర్ ఎం.జాఫర్, ఇఫ్‌కో స్టేట్ మార్కెట్ మేనేజర్ పి.రామకృష్ణ, ప్రొఫెసర్లు డాక్టర్ పూర్ణిమామిశ్రా, డాక్టర్ షహనాజ్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ గౌతమి, డాక్టర్ విద్య, డాక్టర్ శ్రీనివాస్ , వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 24: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని పదోపటాలం కమాండెంట్ సాంబయ్య తెలిపారు. ఏడీజీపీ స్వాతిలక్రా ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా కమాండెంట్, పటాలం సిబ్బంది జిల్లాకేంద్రంలోని బాలసదనాన్ని శనివారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం చిన్నారులకు పండ్లు, డిక్షనరీలు, చార్ట్స్, బుక్స్, డైనింగ్ టేబుల్స్, షూస్, తినుబండారాలు వితరణ చేశారు. ఆర్ఐ శ్రీధర్, రఫి, శంకర్, మాసయ్య, అధికారులు పాల్గొన్నారు.

జోగుళాంబ ఆలయంలో హైకోర్టు జడ్జీలు

అలంపూర్, ఫిబ్రవరి 24 : పట్టణంలోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను శనివారం తెలంగాణ హైకోర్టు జడ్జి ఎంజీ ప్రియదర్శిని, కర్ణాటక హైకోర్టు జడ్జి సుమలత దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. హైకోర్టు న్యాయమూర్తుల వెంట జిల్లా జడ్జి నిర్మలా గీతాంబ తదితరులు ఉన్నారు.

నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలి

వనపర్తి, ఫిబ్రవరి 24: వాతవరణ పరిస్థితులో నేల, నీటి యాజమాన్య పద్ధతులపై రైతులు శ్రద్ధ వహించాలని డీఏవో చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాగవరం రైతు వేదికలో హైదరాబాద్ పరిశోధన సంస్థ, జాతీయ నీటి మిషన్, జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నీటి యాజమాన్యం పద్ధతులపై ఏఈవోలతో నిర్వహించిన సమావేశంలో డీఏవో మాట్లాడారు. అనంతరం ఏఈవోలకు నీటి సంరక్షణ, రైతుల పొలాల్లో నీటి యాజమాన్యం, ప్రకృతి సేంద్రియ వ్యవసాయం, సూక్ష్మ నీటి పారుదలపై శిక్షణ ఇచ్చారు. అలాగే.. జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రైతులకు ఎరువులు విక్రయిస్తున్న దుకాణాల లైసెన్స్‌లను కలెక్టర్ ఆదేశాలనుసరం రద్దు చేసినట్లు డీఏవో శనివారం ప్రకటనలో తెలిపారు.

వైభవంగాధ న్వంతరిస్వామి కల్యాణం

అయిజ, ఫిబ్రవరి 24: మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని ఉత్తనూరులో కొలువుదీరిన ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవీసమేత ధన్వంతరి వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని వేదపండితులు శనివారం కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సుందరంగా అలంకరించిన రథంపై ఆశీనులై పురవీధుల గుండా ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. అలాగే పట్టణంలోని రంగుపేటలో వెలిసిన మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి కల్యాణం కమనీయంగా సాగింది. ఉదయం ఉత్సవమూర్తులకు అభిషేకం చేసిన వేదపండితులు 12:15 గంటలకు వేదమంత్రోచ్చారణల మధ్య మద్దిలేటి లక్ష్మీనరసింహుడి కల్యాణం జరిపించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఆశీనులను చేసి, గ్రామపురవీధుల గుండా ఊరేగించారు. అలాగే కట్టకింద తిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి 12 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా సాగింది. అనంతరం శ్రీదేవి, భూదేవితో వేంకటేశ్వరస్వామి పరిణయ మాడారు. అలాగే రాజాపురంలో స్వయంభూ గుంటి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ప్రభోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవీ సమేత గుంటి రంగనాథుడు ప్రభోత్సవంపై ఆశీనులై భక్తులను ఆశీర్వదించారు.

సామూహిక సత్యనారాయణ వత్రం

రాజోళి, ఫిబ్రవరి 24: మండల కేంద్రంలో వెలిసిన లక్ష్మీ వైకుంఠనారాయణ స్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీవైకుంఠ నారాయణ స్వామికి అభిషేకాలు చేశారు. ఉదయం 10గంటలకు ఐదుగురు దంపతులతో సామూహిక సత్యనారాయణ వత్రాలు నిర్వహిస్తూ తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామివారి రథాన్ని లాగారు.

వైభవంగా శ్రీనివాసుడి కల్యాణం

మల్దకల్ , ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడి కల్యాణం నిర్వహించారు. అంతకు ముందు అర్చకులు రమేశ్‌చారి, మధుసూదన్‌చారి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేసి కల్యాణం జరిపించారు.

కొత్తకోటలో నేత్ర పర్వంగా..

కొత్తకోట/ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 24: మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలోని దత్త కోటిలింగేశ్వర ఆలయంలో శనివారం అర్చకులు శివపార్వతుల కల్యాణం నేత్ర పర్వంగా నిర్వహించారు. ముందుగా శివలింగానికి ఏకారుద్రాభిషేకం, అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఖిల్లాఘణపురం మండల కేంద్రంలోని మార్కెండేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, పల్లకీ సేవ నిర్వహించారు.

భూలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

గద్వాలటౌన్, ఫిబ్రవరి 24 : గద్వాల